క్లుప్తంగా

జీఎస్టీ తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పించాలి



నెహ్రూనగర్: జీఎస్టీ తగ్గింపు వలన ప్రజలకు ఏ రంగాల్లో ఎంత మేలు జరుగుతుందో స్పష్టంగా అర్థమయ్యేలా తెలియజేయాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. బుధవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో జీఎస్టీ 2.0పై మెప్మా ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని గణనీయంగా తగ్గించినట్లు చెప్పారు. కార్యక్రమంలో జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ అనసూయ, నగరపాలక సంస్థ డెప్యూటీ కమిషనర్ బి.శ్రీనివసరావు, రెవెన్యూ అధికారి రవి కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు బియ్యం పంపిణీ



పట్నంబజారు: ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా బుధవారం పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య నేతృత్వంలో విద్యార్థి విభాగం నేతలు అరుణ్, గోపి ఆధ్వర్యంలో పేదలకు సీతమ్మ కాలనీలో బియ్యం పంపిణీ చేశారు. కార్పొరేటర్లు పడాల సుబ్బారెడ్డి, షేక్ రోషన్‌లు కార్యక్రమానికి హాజరై బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నేతలు వినోద్, గంటి, రవి, జగదీష్, బాజి, సాజిద్, రాజేష్, అజయ్, కరీం, కిరణ్, బాబి, తేజ, వీరాస్వామి, హోసన్న పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి



గుంటూరు మెడికల్: రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఒకరు చేసే రక్తదానంతో నలుగురి ప్రాణాలు కాపాడవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొర్రా విజయలక్ష్మి అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం గుంటూరు జీజీహెచ్ బ్లడ్‌బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ రక్తాన్ని ప్రత్యామ్నాయం లేదని, రక్తదానం పుణ్యకార్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు, జీజీహెచ్ సూపరింటెండెంట్ యశస్వి రమణ, ఆర్‌బీఎస్‌కే జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ రోహిణి రత్నశ్రీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.ప్రియాంక పాల్గొన్నారు.

జీజీహెచ్ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలి



గుంటూరు మెడికల్: జీజీహెచ్‌కు ఏడు జిల్లాలకు చెందిన రోగులు ప్రతిరోజూ వస్తుంటారని, వ్యాధులు తగ్గుముఖం పట్టేందుకు ఆస్పత్రిని పరిశుభ్రంగా ఉంచేందుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యశస్వి రమణ చెప్పారు. ఆసుపత్రి శానిటేషన్ కాంట్రాక్ట్ బాధ్యతలు దక్కించుకున్న ముంబాయికి చెందిన ఆల్ సర్వీసెస్ గ్లోబల్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ప్రతినిధులతో బుధవారం సూపరింటెండెంట్ డాక్టర్ యశస్వి రమణ సమావేశమై పలు సూచనలు చేశారు. ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచేందుకు అత్యాధునిక పరికరాలు వినియోగించడంతోపాటు, నాణ్యమైన క్లీనింగ్ ఉత్పత్తులు వాడాలని సూచించారు. సిబ్బందిని సరిపడా నియమించి నిత్యం ఆసుపత్రిలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు కృషి చేయాలన్నారు.



ఏటుకూరు రోడ్ కన్యకా పరమేశ్వరి ఎన్‌క్లేవ్‌లో మహిషారుమర్దినిగా..



లాలాపేట శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు..



ఆర్ అగ్రహారం శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదిలక్ష్మీ అలంకారం



హౌసింగ్‌బోర్డు కాలనీ షిరిడి మందిరంలో మహిషారుమర్దినిగా..



బ్రాడీపేట లోని శంకర మందిరంలో మహిషాసురమర్దినిగా..



అరండల్‌పేట లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో మహిషాసురమర్దినిగా..



ఏటీఅగ్రహారం సత్యదేవ మందిరంలో మహిషాసురమర్దినిగా..

మహిషాసుర మర్దినిగా అమ్మవారు



విద్యానగర్ మూడో వీధిలో శ్రీసాయిసన్నిధానంలో మహిషాసురమర్దినిగా..

నగరంపాలెం: గుంటూరు నగరంలోని దేవాలయాల్లో శ్రీ దేవీ శరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం పదో రోజుకి చేరాయి. పలు దేవాలయాల్లో అమ్మవారికి మహిషాసురమర్దిని అలంకారం చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయాల వద్ద బారులుతీరారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

గుంటూరు ఎడ్యుకేషన్: మల్లికార్జునపేటలోని గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి దేవస్థానంలో బుధవారం అమ్మవారు మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చారు.



మారుతీనగర్‌లోని కంచి పీఠంలో మహిషాసురమర్దినిగా..



చుట్టుగుంట పోలేరమ్మ గుడిలో మహిషాసురమర్దినిగా..



సంపత్‌నగర్‌లో సింహవాహనపై అమ్మవారు



ఆర్ అగ్రహారంకన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో మహిషాసురమర్దిని



మల్లారెడ్డినగర్ శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో మహిషాసురమర్దినిగా..



సిద్ధార్థనగర్ శ్రీకనకమహాలక్ష్మీ మందిరంలో మహిషాసురమర్దినిగా అమ్మవారు



జిల్లా కోర్టు రోడ్డులోని వీర్ల అంకమ్మ ఆలయంలో..

అంతర్గత డ్రెయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి

కమిషనర్ పులి శ్రీనివాసులు



డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

నెహ్రూనగర్: నగరంలో అంతర్గత డ్రెయిన్లలో వ్యర్థాలు నిల్వ లేకుండా ప్రజారోగ్య కార్మికులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. బుధవారం కమిషనర్ ఆర్.అగ్రహారం, ఎత్తు రోడ్ సెంటర్, అడపావారి వీధి, ఏడుగొందుల సందు, సంగడి గుంట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వ్యర్థాలు వేసే కమర్షియల్ సంస్థలకు భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని సిబ్బందిని ఆదేశించారు. వర్షం నీరు డ్రెయిన్లలో సక్రమంగా వెళ్లడానికి వ్యర్థాలు అడ్డుగా ఉంటున్నాయని, ఎప్పటికప్పుడు తొలగిస్తే లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవదన్నారు. పీకలవాగు వెంబడి అవుట్ ఫాల్ డ్రెయిన్ల శుభ్రంపై శానిటేషన్ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజారోగ్య కార్మికులు ఉదయం ఇంటింటి చెత్త సేకరణ అనంతరం మధ్యాహ్నం సమయంలో సచివాలయాల వారీగా తప్పనిసరిగా డ్రెయిన్లను శుభ్రం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వేముల జ్యోతి పద్మజ, నిమ్మల వెంకట రమణ, డీఈఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కూటమి కుట్రలు బద్ధలు కొడదాం

వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ



మాట్లాడుతున్న జాన్‌వెస్లీ, చిత్రంలో పార్టీ నేతలు

పట్నంబజారు: దేశంలోనే క్రైస్తవులను అన్ని రంగాలలో బలోపేతం చేయాలని సంకల్పించిన ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ కొనియాడారు. వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ విభాగం జిల్లా అధ్యక్షుడు వాసిమళ్ళ విజయ్ అధ్యక్షతన బుధవారం బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి కార్యాలయంలో క్రిస్టియన్ విభాగం జిల్లా ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జాన్ వెస్లీ మాట్లాడుతూ క్రైస్తవులు అభివృద్ధి చెందడాన్ని కూటమి ప్రభుత్వం తట్టుకోలేదని, అందుకే అన్ని రంగాలలో క్రైస్తవులను అణచివేతకు గురి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి కుట్రలను బద్ధలు కొడదామని పిలుపునిచ్చారు. క్రిస్టియన్ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ పోలె ముత్యం, రాష్ట్ర కార్యదర్శి మద్దు ప్రేమ్ జ్యోతిబాబు, జిల్లా అధ్యక్షుడు వాసిమళ్ల విజయ్ మాట్లాడారు.కార్పొరేటర్‌లు అంబేడ్కర్, బూసి రాజలత, న్యాయవాది డేవిడ్, బత్తుల దేవానంద్, మాదాసు భాగ్యారావు,జోయల్, ఆలా కిరణ్, జిల్లాలోని నియోజకవర్గాల క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు దెబోరా, విక్టర్, దాసరి రాజా, విక్కీ పాల్గొన్నారు.

వ్యాపారుల సమస్యలు పరిష్కరించేలా కృషి



ఏల్చూరి వెంకటేశ్వర్లు, ఆతుకూరి ఆంజనేయులకు సత్కారం

నగరంపాలెం: వ్యాపారులకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ వ్యాపారుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్(ఐసీసీ) నూతన అధ్యక్షుడు ఏల్చూరి వెంకటేశ్వర్లు అన్నారు. జిన్నాటవర్ కూడలిలోని ఇండియా చాంబర్ ఆఫ్ కామర్స్(ఐసీసీ) ప్రధాన కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఏల్చూరి మాట్లాడుతూ అందరూ కలిసి సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. నూతనంగా ఎన్నికైన ప్రతి ఒక్కరూ మంచి సేవలు అందించాలని చెప్పారు. సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఒక పథకం ప్రకారం ముందుకెళ్తామని అన్నారు. వ్యాపారులకు ఏ సమస్య వచ్చినా సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. శాశ్వత గౌరవాధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి, చాంబర్‌ను అభివృద్ధి చేయాలన్నారు. దేశ వ్యాప్తంగా ఒకే పన్ను విధానం ఉండాలని అన్నారు. రైతులకు సంబంధించి వ్యవసాయ పనిముట్లు, బియ్యం, పప్పు దినుసులపై జీఎస్టీ ఉండరాదని చెప్పారు. రోడ్డు ట్యాక్స్ కూడా తగ్గించాలని పేర్కొన్నారు. జనాభా బాగుంటే ప్రభుత్వాలు, వ్యాపార వర్గాలు బాగుంటాయని అన్నారు. ట్యాక్స్‌లను తగ్గించి, మనుషులకు భారం తగ్గించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ట్యాక్స్ తగ్గించిన వస్తువుల పట్టికలను వ్యాపార దుకాణాల ఎదుట ఉంచాలని సూచించారు. అనంతరం నూతన అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఆతుకూరి ఆంజనేయులు, కార్యవర్గాన్ని సత్కరించారు.

నేడు మాంసం, చేపలు విక్రయాలు నిషేధం

నెహ్రూనగర్: గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం మాంసం, చేపల విక్రయాలు చేయడానికి వీల్లేదని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గాంధీ జయంతి రోజున మాంస విక్రయాలు నిషేధం అమలులో ఉంటుందన్నారు. ఉత్తర్వులు ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

భక్తిశ్రద్ధలతో చండీహోమం



నగరంపాలెం: స్థానిక బృందావన్‌గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ధార్మిక ప్రాంగణంలో భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో దేవిశరన్నవరాత్రుల్లో భాగంగా నిర్వహిస్తున్న చండీహోమం మహా పూర్ణాహుతితో బుధవారం సుసంపన్నమైంది. బొల్లేపల్లి సత్యనారాయణ లలితాంబ దంపతులు వేదపండితుల నిర్వహణలో గణపతికి, శివలింగానికి, నవగ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు, రుద్ర, లక్ష్మీగణపతి, చండీ హోమాలు నిర్వహించి పూర్ణాహుతి చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సిహెచ్.మస్తానయ్య, ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శులు ఊటుకూరి నాగేశ్వరరావు, పుట్టగుంట ప్రభాకరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దసరాకి ఉద్యోగులకు ప్రభుత్వం మొండి చెయ్యి

ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా

గుంటూరు వెస్ట్: దేశం నలుమూలలా జరుపుకునే పండుగ దసరాకు మాత్రం ఉద్యోగుల ఉసురు ప్రభుత్వం పోసుకుంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్ బాషా పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ సమీపంలోని ఉద్యోగుల కార్యాలయ భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచినా ఈ రోజు వరకు నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. కనీసం ఒక్క డీఏ కూడా ఇవ్వలేదన్నారు. విజయ దశమికి కనీసం పెండింగ్ బకాయిలపై స్పష్టత కూడా ఇవ్వకపోవడం ప్రభుత్వం ఉద్యోగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని అర్థమవుతుందన్నారు. 11వ వేతన సంఘం ముగిసి రెండు సంవత్సరాలు అయిన ఇంతవరకు కూటమి ప్రభుత్వానికి స్పందన లేదని, కనీసం కూడా ప్రకటన చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్పష్టమైన నిర్ణయాన్ని ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపుతామని చెప్పి ఇప్పటి వరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం చూడాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు.

గుజ్జనగుండ్లలో వాహనాలు తనిఖీలు



లక్ష్మీపురం: వాహనాలు నడిపే సమయంలో సంబంధిత వాహనాలకు సంబంధించిన పత్రాలు కచ్చితంగా ఉండాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం రాత్రి స్టేషన్ పరిధిలోని గుజ్జనగుండ్ల ప్రాంతంలో వాహనాలు తనిఖీలు చేసి డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.. అటుగా వెళ్ళే వాహనదారుల పత్రాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే వారు మద్యం తాగి నడిపడం వలన ప్రాణాపాయం జరుగుతుందని హెచ్చరించారు. వాహనాలను తనిఖీ చేసి పలువురికి జరిమనా విధించారు.

యువత భవితకు వైఎస్ జగన్ చేయూత



శశిని అభినందిస్తున్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

పట్నంబజారు: రాష్ట్రంలో యువత భవితకు చేయూత అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంతమని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నాలుగు నెలల కాలంలోనే నాలుగు లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమే అందుకు నిదర్శనమన్నారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షుడుగా నియమితులైన కానూరు శశి బుధవారం ఎమ్మెల్సీ అప్పిరెడ్డి ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శశిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడారు. ఇక 20 లక్షల ఉద్యోగాలు ఇస్తా.. ఉద్యోగం ఇవ్వలేకపోతే నెలనెలా నిరుద్యోగ భృతి ఇస్తా.. అని నమ్మకంగా చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా జగనన్న ఇచ్చిన ఉద్యోగాలను కూడా ఊడబీకేశారని మండిపడ్డారు.

తప్పి పోయిన వ్యక్తి అప్పగింత

లక్ష్మీపురం: గత ఏడాది ఫిబ్రవరి 4వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయిన కుమారుడిని పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు బుధవారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాలు.. చంద్రమౌళినగర్‌కు చెందిన మండూరి నరసయ్య కుమారుడు దుర్గా లక్ష్మణరావు 2024లో ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో ఇంట్లో నుంచి వెళ్లిపోయిన కుమారుడు వరంగల్ జిల్లాలో హిజ్రాల్లో కలిసి వాళ్లతోనే జీవిస్తున్నాడని వచ్చిన సమాచారం మేరకు పట్టాభిపురం పోలీసులు దుర్గా లక్ష్మణరావును అదుపులో తీసుకుని స్టేషన్‌కు తరలించారు. సమాచారం కుటుంబ సభ్యులకు తెలియజేసి కుమారుడిని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అలరించిన భక్తి సంగీత విభావరి

నగరంపాలెం: స్థానిక బృందావన్‌గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై బుధవారం భక్తి సంగీత విభావరి నిర్వహించారు. జన చైతన్య గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్ మాదల రత్నగిరిబాబు, కన్నా విద్యా సంస్థల డైరక్టర్ కన్నా మాస్టర్ ఆధ్వర్యంలో చేపట్టారు. అఖిల భారత పంచాయతీ పరిషత్(ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, మాదల రత్నగిరి బాబు, కన్నా మాస్టర్, ఆలయ అధ్యక్షులు సిహెచ్.మస్తానయ్య, సేవా సదన్ అధ్యక్షులు మిరియాల గోపీకుమార్ జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. శ్రీసాయి రాగ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ మునిపల్లె రమణి భక్తి కీర్తనలు అలపించారు. అనంతరం ప్రముఖ గాయకులు ఎండీ.అబ్దుల్‌ఖాదర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో బండ్లమూడి గాంధీ, కంబాల బాబురావు, బాలస్వామి, షేక్ ఇస్మా యిల్, రాజశేఖర్, పి.కుమార్‌శేఖర్ పాల్గొన్నారు.

బుర్రకథ కాలక్షేపం..

స్థానిక అమరావతిరోడ్డులోని అన్నదాన సమాజంలో బుర్రకథ పితామహుడు పద్మశ్రీ నాజర్ కుమా రుడు బాషాజీతో పద్మవ్యూహం బుర్రకథ కాలక్షేపం నిర్వహించారు. ఈ కథ ప్రేక్షకులను అలరించింది. పౌరాణిక కళాకారిణి సుగుణమ్మను సత్కరించారు. కార్యక్రమంలో ఈఓ జి.శ్రీనివాసరావు, కళాకారులు శివప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.